

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : డిఇఒ

మదనపల్లె అర్బన్: జగనన్న గోరుముద్ద విద్యార్థులకు వరమని డిఇఒ శ్రీరాం పురుషోత్తం అన్నారు. సోమవారం మధ్యాహ్నం ఆయన స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో అమలవుతున్న జగనన్న గోరుముద్ద పథకాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహిస్తున్న హెమోగ్లోబిన్ పరీక్షలు వారికి అందజేస్తున్న ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వైద్య శాఖ సిబ్బందితో సమన్వయం చేసుకుని విద్యార్థులందరికీ హెమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు వారి సామర్థ్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలసి భోజనం చేస్తున్న డిఇఒ

మధ్య తరగతి ప్రజలకు వరం ఎంఐజి లేఅవుట్ : కలెక్టర్



ఎంఐజి-2 లే అవుట్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

ప్రజాశక్తి-రాయచోటి

మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఎంఐజి లేఅవుట్లను నిర్మిస్తోందని కలెక్టర్ గిరీష పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ అన్నమయ్య పట్టణాభివృద్ధి సంస్థ ఎంఐజి లేఅవుట్ పేస్-2 ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎంఐజి లేఅవుట్‌లు నిర్మిస్తోందన్నారు. మండలంలోని దిగువ అబ్బవరం గ్రామంలో మొదటి విడతలో 31.07 ఎకరాలలో297 ప్లాట్లు గల ఎంఐజి లే అవుట్ వేశామని తెలిపారు. ఈ లేఅవుట్‌కు సంబంధించి అన్ని ప్లాట్లు విక్రయించామన్నారు. రాష్ట్రంలోని ఎంఐజి లేఅవుట్‌లో అన్ని ప్లాట్లు విక్రయించిన మొదటి అబ్బవరం ఎంఐజి లేఅవుట్ ఇదే కావడం విశేషమన్నారు. ప్రజల కోరిక మేరకు దిగువ అబ్బవరం ప్రాంతంలోని సర్వే నెంబర్ 631/13లో దాదాపు 21.34 ఎకరాలలో ఫేస్-2 కింద మరో లేఅవుట్‌ను నిర్మిస్తామని పేర్కొన్నారు. ఆసక్తిగల ఔత్సాహిక నివాసితుల నుండి ప్లాట్లు కేటాయింపు కొరకు ఈ నెల 21వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. ఆసక్తి గలవారు ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త గడికోట శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ మధ్యతరగతి ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ఎంఐజి లేఅవుట్లు నిర్మిస్తోందన్నారు. తక్కువ రేటుకే అన్ని వసతులతో సిటీని తలపించే విధంగా లేఅవుట్‌లు నిర్మిస్తామన్నారు. చడం జరుగుతుందన్నారు. ఫేస్-2, ఎంఐజి లేఅవుట్‌కు సంబంధించి అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, పైప్ లైన్, రోడ్ల నిర్మాణం, గ్రీనరీ వంటి సుందరీకరణ పనులు వేగవంతం చేయాలన్నారు. కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా ఎంఐజి లేఅవుట్ ఫేస్-2, బ్రోచర్‌ను ఆవిష్కరించారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫార్మాన్ అహ్మద్‌ఖాన్, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషు, లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(అనుడా) చైర్మన్ గురుమోహన్, వైస్ చైర్మన్ నందన్, ప్లానింగ్ అధికారి శైలజ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలి

- అభివృద్ధికి సహకరించని మున్సిపల్ అధికారులు
- నిరసనలో 22వ వార్డు కౌన్సిలర్ ముబీనా

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

తమ వార్డులో అభివృద్ధికి మున్సిపల్ అధికారులు సహకరించడం లేదని అధికార పార్టీకి చెందిన 22వ వార్డు కౌన్సిలర్ ముబీనా సలీం అన్నారు. మున్సిపాలిటిలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట వార్డు ప్రజలతో కలిసి ధర్నా నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వార్డు అభివృద్ధికి సహకరించని మున్సిపల్ కమిషనరుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషా ప్రజలు అభివృద్ధి సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుంటే ఎమ్మెల్యే, కౌన్సిల్ ఆమోదించి జరుగుతున్న పనిని ప్రజలకు అసౌకర్యంగా మధ్యలో ఎందుకు ఆపివేశారో వార్డు ప్రజలకు సమాధానం చెప్పాలని నిలదీశారు. మైనార్టీ మహిళా కౌన్సిలర్ అంటే చులకనగా ఉందా అని ప్రశ్నించారు. తన వార్డులో అభివృద్ధికి సహకరించుకుంటే సహించేది లేదన్నారు. సమాధానం చెప్పకుంటే ధర్నా చేస్తామని చెప్పినా కమిషనర్ స్పందించకపోవడంతో ఆమె నిరసన తెలిపి ధర్నాకు పునుకొని, కమిషనర్ వైఖరిని వ్యతిరేకిస్తు నినాదాలు చేశారు. కాగా కౌన్సిలర్ ధర్నాతో కార్యాలయంలోని ప్రజల రాకపోకలకు అడ్డంకిగా ఉన్నారని స్థానిక వన్ టౌన్ పోలీసులు రంగప్రవేశం చేశారు. ధర్నాను విరమించాలని ఎస్ఐ హరిహర ప్రసాద్ నచ్చచెప్పినా ఆమె అంగీకరించ పోవడంతో అరెస్టు చేసి వన్ టౌన్ పోలీస్ స్టేషనుకు తరలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ముబీనా సలీం మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వార్డులో ప్రజలు మనోభావాలను గౌరవిస్తూ అసంపూర్తిగా నిలిపి వేసిన రోడ్డు పనిని పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే కమిషనర్ వైఖరిపైన ముఖ్యమంత్రి, మంత్రి, ఎంపీ దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు.



నిరసన తెలుపుతున్న కౌన్సిలర్ ముబీనా సలీం, వార్డు ప్రజలు

చలో విజయవాడను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మున్సిపల్ ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 24వ తేదీన తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్ అన్నారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ జనార్ధన్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తామని, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని, దళారీ వ్యవస్థ రద్దు, ఇంజినీరింగ్ కార్మికులకు స్కిల్, సెమి స్కిల్డ్ వేతనాల అమలు వంటి హామీలు ఇచ్చి నాలుగున్నరేళ్ళు పూర్తవుతున్నా హామీల అమలు పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని పేర్కొన్నారు. పెరుగుతున్న పట్టణాల విస్తీర్ణం, జనాభా దృష్ట్యా కార్మికుల సంఖ్యను పెంచలేదని, తదితర సమస్యల పరిష్కారం కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఒక్కరోజు పనులు నిలుపుదల చేసి చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టామని తెలిపారు. కార్యక్రమానికి మున్సిపల్ కార్మికులు, ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల జిల్లా అధ్యక్షులు సి.హెచ్ ఓబయ్య, ప్రసాద్, లక్ష్మీదేవి, ఎం.రమణ, రవిశంకర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న సిఐటియు నాయకులు

అర్జీలను వెంటనే పరిష్కరించాలి : గిరీష



ప్రజల సమస్యలు వింటున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి-రాయచోటి

స్పందనలో వచ్చిన ఆర్జీలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గిరీషా పిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను జెసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి జయరాజ్‌లతో కలసి అర్జీలను కలెక్టర్ గిరీషా పిఎస్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసిందని చెప్పారు. స్పందన వేదికగా వివిధ సమస్యలపై ప్రజల నుంచి స్వీకరిస్తున్న అర్జీలను అర్హత మేరకు నాణ్యతతో కూడిన విధంగా పూర్తి స్థాయిలో నిర్ణీత కాల వ్యవధిలోనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అధికారులు స్పందన అర్జీలపై తక్షణం దృష్టి పెట్టాలన్నారు. సమస్యను పరిష్కరించలేని పక్షంలో అందుకు గల కారణాలను ఆర్జీదారులకు వివరించాలన్నారు. ఫిటిషన్లు రీ ఓపెన్ కాకుండా చూడాలన్నారు. స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు కొంత మంది వినతిపత్రాలు సమర్పించారు. వాటిలో టి.సుండుపల్లి మండలంలోని తిమ్మసముద్రం కస్పా చెందిన ఎస్.ఎం.రెహమాన్ తనకు వికలాంగుల పెన్షన్ మూడు వేలు వస్తున్నది. ఒకరి సాయం లేనిదే ఏ పని చేసుకోలేను. వికలాంగుల సర్టిఫికెట్‌లో నాకు 50 శాతం అని రాశించారు. పెన్షన్ ఐదు వేలు ఇవ్వాలని వారు వినతిపత్రం అందజేశారు. మొలకలచెరువు మండలంలోని బి కొత్తకోటకు చెందిన ఎం.ఆంజనేయులు తమ పెద్దల నుండి వస్తున్న భూమిని తనకు మరియు తన చిన్నాన్నకు సరి సమానంగా సర్వే చేసి ఆన్‌లైన్ పాస్ పుస్తకం మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. మదనపల్లి మండలంలోని అంకి శెట్టిపల్లికి చెందిన సి.జయమ్మ తమ అమ్మా, నాన్న మరణించారని, తమ భూమి గుత్తకు ఇవ్వడం జరిగిందని, ఇప్పుడు ఆ భూమి ఇవ్వకుండా దౌర్జన్యం చేస్తున్నారని వినతి పత్రం అందజేశారు. నందలూరు మండలం పాటూరు గ్రామానికి చెందిన ఎస్.ఉస్మా తన భూమి నేషనల్ హైవేకి పోవుచున్నదని, కావున తన భూమికి వచ్చే నష్టపరిహారం ఇప్పించాలని వినతి పత్రం అందజేశారు. బి.కొత్తకోటకి చెందిన ఎం.కృష్ణమూర్తి యూనియన్ బ్యాంక్ బి.కొత్తకోట బ్రాంచ్‌లో రూ.29 వేలు డిపాజిట్ చేశానని, తనకు తెలియకుండా డబ్బు మొత్తం విత్ డ్రా అయింది. బ్యాంకు వాళ్ళని అడగ్గా నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని వినతి పత్రం అందజేశారు. తంబళ్లపల్లి మండలం చెందిన పి.మల్లమ్మ గునాది బిల్లు పడలేదని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వచ్చిన ఆర్జీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో జిల్లా వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలపై సమ్మేళనం

ఎపి రైతు సంఘం అన్నమయ్య, కడప జిల్లాల కార్యదర్శులు



కరపత్రం ఆవిష్కరిస్తున్న రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి- రాయచోటి

ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో కడప, అన్నమయ్య జిల్లాల రైతాంగ సమస్యలపై సెప్టెంబర్ 9, 10వ తేదీలలో కడపలో నిర్వహిస్తున్న రైతు సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని అన్నమయ్య, కడప జిల్లాల రైతు సంఘం కార్యదర్శులు రామచంద్రయ్య, దస్తగిరిరెడ్డి తెలిపారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్ కార్యాలయం ఆవరణంలో వారు కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మేళనంలో మద్దతు ధరలు, పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు, రైతాంగం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలు తదితర అంశాలపై చర్చిస్తారని పేర్కొన్నారు. కడప, అన్నమయ్య జిల్లాలను రైతాంగ సమస్యలను చర్చిస్తామని పేర్కొన్నారు. గాలేరు నగరి హంద్రీనీవా, తెలుగు గంగ, వెలిగల్లు ప్రాజెక్టుల ఉన్న పంటకాలాలను పూర్తి చేయాలని తదితర డిమాండ్లను భవిష్యత్ కార్యాచరణగా రూపొందిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశాన్ని రెండు జిల్లాలోని రైతులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సమావేశాలకు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డితో పాటు ముఖ్యమైన రైతు సంఘం కడప, అన్నమయ్య జిల్లాల రైతు సంఘం నాయకులు పాల్గొంటారని తెలిపారు కార్యక్రమంలో రైతు సంఘం అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు నాగ బసిరెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ఇంటింటి సర్వే వంద శాతం పూర్తి చేయాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి-రాయచోటి

ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ, ఓటరు నమోదు జాబితా 2024కు సంబంధించి జిల్లాలో చేపడుతున్న ఇంటింటి సర్వేని వంద శాతం పూర్తి చేయాలని తహశీల్దార్‌లను కలెక్టర్ గిరీష ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హల్ నుంచి పలు అంశాలపై సంబంధిత మండల అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి సర్వేని జాగ్రత్తగా చేపట్టాలని, మరో రెండు రోజుల్లో ఈ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలన్నారు. ఇంటింటి సర్వే పూర్తయిన తర్వాత బిఎల్ఒ యాప్‌లో వివరాలను నమోదు చేయాలన్నారు. జగనన్న కాలనీలలో త్రాగునీరు, విద్యుత్ ఇచ్చారో లేదో సంబంధించి పెండింగ్ లేకుండా రీ వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలన్నారు. రెండు రోజుల్లో రీ వెరిఫికేషన్ పూర్తి కావాలన్నారు. బి.కొత్తకోట, చిన్నమండెం మండలం రీ వెరిఫికేషన్ జీరో పర్సెంట్ ఉందన్నారు. ఎవరైతే జీరో పర్సెంట్ ఉన్నారో వాళ్లకు షోకజ్ నోటీస్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గత వారం నుంచి ఎటువంటి ప్రోగ్రస్ లేదన్నారు. ఇంకుడు గుంతలు చాలా అవసరమని గురువారం కల్లా సాంక్షన్ చేయించుకోవాలన్నారు. పూర్తయిన ఇళ్లకు సంబంధించి ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలన్నారు. వైయస్సార్ చేయూత వెరిఫికేషన్ మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపిడిఒలను ఆదేశించారు. అమ్మఒడి, విద్యాదివెన, కాపు నేస్తం ఈకేవైసీ త్వరగా పూర్తి చేయాలన్నారు. జగనన్న పాలవెల్లువ వాలింటర్ సర్వే 9 శాతం మాత్రమే చేశారు. ఎంపీడీఓలు ప్రత్యేక దృష్టి పెట్టి వచ్చే వారం కల్లా వాలింటర్ లతో సర్వే పూర్తి చేయించాలని మండల అభివృద్ధి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పలు అంశాలపై కలెక్టర్ సమీక్షించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సమీక్షలో జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి, చీఫ్ ప్లానింగ్ అధికారి కృష్ణనాయక్, విఎస్ డబ్ల్యూఎస్ ఎఒ మనోహర్ రాజు, హౌసింగ్ పీడీ శివయ్య, ఇరిగేషన్ జిల్లా అధికారి కృష్ణమూర్తి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజు, వెనుకబడిన తరగతుల శాఖ సంక్షేమ అధికారి సందప్ప, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

23న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాక

రాజంపేట అర్బన్ : జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి రాజంపేటకు ఈ నెల 23వ తేదీన వస్తున్నారని ఆర్‌డిఒ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ అధికారి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్‌డిఒ సభా భవనంలో రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాలలో ప్రభుత్వం సాధించిన ప్రగతిపై, సంక్షేమ పథకాలైన నవరత్నాలు, ఓట్ల ప్రక్రియలపై నిర్వహించే సమీక్షా సమావేశంలో మంత్రి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి, రాజంపేట, రైల్వేకోడూరు ఎమ్మెల్యేలు మేడా వెంకట మల్లిఖార్జునరెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్‌డిఒ, పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

రాయచోటి: జిల్లాలోని ఆయా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఐసిడిఎస్ పీడీ ధనలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు (20), అంగన్వాడీ సహాయకురాలు (37), మినీ అంగన్వాడీ కార్యకర్తలు (11) పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం నియామకపు ప్రక్రియ నిర్వహిస్తారన్నారు. ఈ నెల 31లోగా పూర్తి చేసిన దరఖాస్తులను ఐసిడిఎస్ కార్యాలయంలో ఇచ్చి రశీదు పొందాలన్నారు.

7, 8న ఆర్ఎస్‌యు రాష్ట్ర సదస్సు

రాయచోటి టౌన్ : సెప్టెంబర్ 7, 8వ తేదీల్లో గుంటూరులోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించబోయే ఆర్ఎస్‌యు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆర్ఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రశాంత్ అన్నారు. సోమ వారం పట్టణంలోని స్థానిక దివ్య తేజ స్కూల్‌లో ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్ నాయకులు నాగేశ్వర్‌రావు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యను కాపాడుకుందాం దేశాన్ని రక్షించుకుందాం అనే అంశంపై ఆర్ఎస్‌యు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే సదస్సులో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. విద్యను కాపాడుకునేందుకు భవిష్యత్ ఉద్యమ కార్యాచరణపై చర్చిస్తారన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్‌యు జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్, కళ్యాణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

28న తెలుగు భాషా పురస్కారాలు

కడప అర్బన్ : వ్యావహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషా వికాసానికి విశేష కృషి చేసిన ఐదుగురికి తెలుగు భాషా రత్నలి పురస్కారాలను ఈనెల 28న ప్రదానం చేస్తున్నట్లు ప్రముఖ సాహితీవేత్త, భారత రాష్ట్రపతి పురస్కార గ్రహీత విద్వాన్ డాక్టర్ గానుగ పెంట హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ తెలుగు భాషా వికాస ఉద్యమం, మహా కవయిత్రి మొల్ల సాహితీ పీఠం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా ముఖ్య అతిథిగా హాజరై పురస్కారాలు ఇస్తారన్నారు. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలోని భవనంలో ఉదయం 10 గంటలకు నిర్వహించే సభలో అవార్డులు ఇస్తామని పేర్కొన్నారు.



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మహంతి

చెత్త పన్ను నుంచి మినహాయింపునివ్వాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ప్రయివేట్ పాఠశాలలకు చెత్తపన్ను నుంచి మినహాయింపనివ్వాలని గత నెల 21వ తేదీన మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చినా స్పందన లేదని అన్-ఎయిడెడ్ ప్రయివేట్ స్కూల్స్ ఫెడరేషన్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం యుపిఎస్ఎఫ్ నాయకులతో కలిసి స్పందనలో భాగంగా కమిషనర్ ప్రమీలను మరోసారి చెత్త పన్ను సమస్యను విన్నవించారు. ఈ సందర్భంగా ఎపి యుపిఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రవీణ్ కంటి మహంతి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మదనపల్లి మున్సిపాలిటీ పరిధిలో చిన్నచిన్న ప్రయివేట్ పాఠశాలలకు నెలకు రూ.వెయ్యి చెత్త పన్ను వసూలు చేస్తున్నారన్నారు. ఫెడరేషన్ రాయలసీమ అధ్యక్షులు ఎస్.మనోహర్ మాట్లాడుతూ పట్టణ పరిధిలో ఉన్న చిన్న బడ్జెట్ ప్రయివేట్ స్కూల్ కరస్పాండెంట్లు కలిసి చెత్త పన్ను విషయం ఆరా తీయగా ఇప్పటి వరకు ఈ అంశాన్ని కౌన్సిల్ సమావేశంలో పెట్టలేదని పేర్కొన్నారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి అంజాద్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ప్రయివేట్ పాఠశాలలకు చెత్త పన్నును తగ్గించాలని, లేనిపక్షంలో ఈ అంశంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు సాబ్ జాన్, అరుణ్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జాతి మనుగడకు మాతృభాష మకుటం

పీలేరు: ఏ భాషకు లేని అవధాన ప్రక్రియ తెలుగు భాష సొంతమని, జాతి మనుగడకు భాషే జీవనాధారమని మండల విద్యాశాఖ అధికారి బాలసుబ్రమణ్యం తెలిపారు. సోమవారం మండలంలోని స్థానిక యర్రావారిపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీహరి అధ్యక్షతన, తెలుగు పండితులు గండుపల్లి గోవిందయ్య నిర్వహణలో శతావధాని ఆముదాల మురళి అష్టావధానం జరిగింది. ఈ సందర్భంగా పృచ్ఛకులు తెలుగు భాషకు సంబంధించిన ప్రశ్నలు, స్థానికత అంశాలపై వర్ణనాత్మక ప్రశ్నలకు అవధాని ఆసక్తికర సమాధానాలిచ్చారు. కార్యక్రమంలో సంధానకర్తగా మన్నవ గంగాధర ప్రసాద్ వ్యవహరించగా మండల విద్యాశాఖ అధికారి-2 సతీష్ బాబు, పృచ్ఛకులుగా గోవిందయ్య, దేవానందరెడ్డి, యువశ్రీ మురళి, డాక్టర్ నెమిలేటి కిట్టన్న, గురుదేవ్, జగదీష్ ప్రసాద్, చిన్న ఎర్రయ్య, రంగయ్య స్థానిక, పరిసర పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందరేగా కవి, రచయిత, తెలుగు ఉపాధ్యాయులు గండుపల్లి గోవిందయ్య రాసిన శుభోదయ సూక్తులు పుస్తక ఆవిష్కరణ చేశారు.



మాట్లాడుతున్న ఎంఇఒ బాలసుబ్రమణ్యం



మహిళను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

పారదర్శకంగా జగన్ పాలన : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-రాయచోటి

సంక్షేమ పథకాల రారాజు సిఎం జగన్ అని వైఎస్‌ఆర్ సిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం సంబేపల్లె మండలం రౌతుకుంట గ్రామంలో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి ,ఎంపిపి ఆవుల నాగశ్రీ లక్ష్మీ, మాజీ జెడ్ పి టి సి గొర్ల ఉపేంద్రా రెడ్డి, సర్పంచ్ హసీనా నూర్, ఎంపిటిసి భద్రయ్య, వివి ప్రతాప్ రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. బాటవారిపల్లె, కుమ్మరపల్లె, పోతువాండ్లపల్లె, దళితవాడలలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ గడప గడపకూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందివ్వాలన్నదే జగనన్న ఆశయమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి నాగిరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి నాగా రంజాన్ వలీ, మండల వ్యవసాయ సలహా సంఘ అధ్యక్షుడు వాసుదేవరెడ్డి, సర్పంచులు ఆవుల వేణుగోపాల్‌రెడ్డి, అంచల రామచంద్ర, వెంకట రమణ నాయక్,మోహన్, దండు నాగభూషన్‌రెడ్డి, ఎంపిటిసి శ్రీధర్‌రెడ్డి, కాకులపల్లె రమణారెడ్డి, మండల వ్యవసాయ సలహా సంఘ అధ్యక్షుడు వాసుదేవరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, వసంత శ్రీనివాసులురెడ్డి, జయరామి రెడ్డి, నరసింహారెడ్డి, సురేంద్రారెడ్డి పాల్గొన్నారు.

శిబిరంలో కనీస సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి - రాయచోటి

రాయచోటి పట్టణంలోని బాలికల పాఠశాల ఆవరణంలో, నియోజకవర్గంలోని చిన్నమండెం, సంబేపల్లి, గాలివీడు, రాయచోటి, రామాపురం, లక్కిరెడ్డిపల్లె మండలాల నుంచి వచ్చిన విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వ అధికారులు కనీస సౌకర్యాలు కల్పించకపోవడం బాధాకరమని రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ అధ్యక్షులు వంగిమల్ల రంగారెడ్డి పేర్కొన్నారు సోమవారం కలెక్టర్ గిరిషాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ వికలాంగులు పలు ప్రాంతాల నుంచి అనేక ఇబ్బందులతో ఇక్కడికి వచ్చారని పేర్కొన్నారు. వారికి అవసరమైన పరికరాలు, వాహనాలు కోసం దరఖాస్తులు సమర్పించారని చెప్పారు.శిబిరంలో కనీసం తాగునీరు ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని వాపోయారు. అన్ని మండలాలకు కలిపి ఒకే కౌంటర్ ఏర్పాటు చేయడంతో ఆ కౌంటర్ వద్ద వికలాంగులు క్యూలో పడిగాపులు కాయాల్సి వచ్చిందని, అధికారులు వికలాంగుల పట్ల ఇలా చిన్నచూపు చూడడం తగదని తెలిపారు. 2016 వికలాంగుల చట్టం ప్రకారం అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయం శిబిరంలో ఉన్న వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కిషోర్ బాబును అడగగా ఆయన నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని వాపోయారు. వివిధ మండలాలు, గ్రామాల నుంచి భారీ సంఖ్యలో వికలాంగులు, ఆటోలు బస్సుల ద్వారా పలు రకాల ఇబ్బందులు ఎదుర్కొని ఇక్కడికి వస్తే కనీస సౌకర్యాలు కల్పించకపోవడం బాధాకరమన్నారు. విషయమై తాము వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్‌కు, ముఖ్యమంత్రికి తమ సంఘం తరపున ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. త్వరలో ప్రజాసంఘాల ద్వారా ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.



అంగన్వాడీ విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, పంపిణీ చేస్తున్న ఎంపిపి

అంగన్వాడీ విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలో ఒగన్వాడీ కేంద్రంలో ఉన్న విద్యార్థులకు స్థానిక ఎంపిపి గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి తన సొంత ఖర్చులతో ప్లేట్లు, గ్లాసులు వితరణ చేశారు. సోమవారం మండలంలో ఉండే 68 అంగన్వాడీ కేంద్రాల్లో చదువుకుంటున్న పిల్లలకు ప్లేట్లు, గ్లాసులు, బలపాలు 700 మందికి పిల్లలకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నేడు జగనన్న ప్రభుత్వంలో ప్రతి పేద విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించడం చాలా గొప్ప విషయమన్నారు. అందుకోసమే ప్రతి పాఠశాలలో ఇంగ్లీషు మీడియం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా తాను కూడా పేద విద్యార్థులకు ఎంతో కొంత సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మల్లేశ్వరి, అంగన్వాడీ సూపర్వైజర్ సరస్వతమ్మ, సర్పంచ్ నాగిరెడ్డి అంగన్వాడీ సిబ్బంది, వైసిపి నాయకులు రెడ్డప్పరెడ్డి, సుబ్బరామరాజు పాల్గొన్నారు.

లైన్‌మెన్ తీరుతో అన్నదాతలకు అవస్థలు

ప్రజాశక్తి -బి. కొత్తకోట



లైన్‌మెన్ రాకపోవడంతో తానే మరమ్మతులు చేసుకుంటున్న రైతు

పట్టణం సమీపంలోని జనుపువారిపల్లి విద్యుత్ శాఖ లైన్ మెన్ తీరుతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా సోమ వారం పలువురు రైతులు మాట్లాడుతూ విధి నిర్వహణలో లైన్‌మెన్ సిద్దయ్య నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఏదైనా విద్యుత్ సమస్య సమాచారమిస్తే సమ యానికి రాడని, మీఊరు ఎక్క డుందో మాకు తెలియదని, మాకు వీలు కుదిరి నప్పుడు వస్తామని నిర్లక్ష్యంగా సమా ధానం చెబుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పంట ఎండిపో తుందని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తే రైతుల మీద కోపంతో ఊగిపోతూ దుర్భాషలాడతాడని రైతు శ్రీరాములు తెలిపారు. లైన్‌మెన్ వెంట ఒక అసిస్టెంటుని పెట్టుకుని విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు అతనుకు, వీలు ఉన్నప్పుడు వచ్చి సమస్య పరిష్కరించినప్పుడు ఒట్టి చేతులతో పంపకూడదని అతని వెంట వచ్చే అసిస్టెంట్ చేత డబ్బులు కూడా ఇవ్వాల్సిందేనని రైతులు తమ గోడును వ్యక్తపరిచారు. ఇక లైన్‌మెన్ సకాలంలో స్పందించకపోవడంతో కొందరు రైతులు ట్రాన్స్ ఫార్మర్లలో తామే ఫీజులు వేసుకుంటూ పంటలను కాపాడుకుంటున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న లైన్‌మెన్‌పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

సిడబ్ల్యుసి సభ్యుల ఎన్నిక హర్షణీయం

ప్రజాశక్తి-పుల్లంపేట



రాహుల్‌గాంధీతో ఎస్‌సి సెల్ కన్వీనర్ శాంతయ్య(ఫైల్ ఫొటో)

జాతీయ కాంగ్రెస్ పార్టీలో సిడబ్ల్యుసి సభ్యులుగా ఎన్.రఘు వీరారెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులుగా పల్లంరాజు, శాశ్విత ఆహ్వానితులుగా కొప్పులరాజు, టి. సుబ్బరామిరెడ్డిలను ఎన్నుకోవడం హర్షణీయమని పిసిసి ఎస్‌సిసెల్ కన్వీనర్ ఎన్.శాంతయ్య , నియో జకవర్గ ఇన్‌ఛార్జి గోసాలదేవి పేర్కొ న్నారు. అదేవిధంగా రాష్ట్రానికి సిడబ్ల్యుసి కార్యవర్గంలో తెలుగు వారికి అత్యధిక స్థానాలను రావడానికి కృషిచేసిన పిసిసి ప్రెసిడెంట్ గిడుగు రుద్రరాజుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే 2024 ఎన్నికల్లో రాహుల్‌గాంధీని ప్రధానిగా చేసుకునేందుకు నాయ కులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేస్తే పదవులు వాటంతటకే అవి వస్తాయని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిగమాల రమేష్, కాంగ్రెస్ మహిళా నాయకురాలు రాణి, సలోమి, కళావతి, కోటేశ్వరమ్మ, శివకృష్ణ, సిగమాలరవి పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పాలన : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చాపాడు

వైసిపి ప్రభు త్వం ప్రజల వద్దకే పాలనను తెచ్చిందని ఎమ్మెల్యే ఎస్. రఘు రామిరెడ్డి అన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన మున్సి పాలిటీ పరిధిలోని కృష్ణా పురం, భుమాయపల్లె గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి ప్రభుత్వానికి వైసిపి ప్రభు త్వానికి గల తేడాను ప్రజలకు వివరించారు. సిఎం జగన్ ఏర్పాటు చేసిన సచి వాలయం, వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన వచ్చిం దన్నారు. గ్రామాల్లో తన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, వైసిపి నాయకులు బిఎల్ రఘురామయ్య, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పంట నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి - లింగాల

రైతులు తమ పంటలను తప్పక నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి రమేష్ సూచించారు. మండలంలోని పెద్దకుడాల, కామసముద్రం రైతు భరోసా కేంద్రాల్లో సోమ వారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన 2023 ఖరీఫ్ పంటల నమోదు కార్యక్రమాన్ని పరి శీలించారు. వేరుశనగ, పత్తి పంటల నమోదు కార్య క్రమాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. పంట నమోదు చేయించుకొనకపోతే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు ఇతరత్రా అందవని ఆయన రైతులకు వివరించారు.

రాజారెడ్డి హత్య కేసు సిఐడికి అప్పగించాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

పూజ ఇంటర్నేషనల్ స్కూల్ అధినేత రాజారెడ్డి హత్య కేసును సిఐడికి అప్పగించాలని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక నెహ్రూ రోడ్‌లోని తన కార్యాలయంలో సోమ వారం ఆయన విలేక రుల తో మాట్లాడుతూ రాజారెడ్డి హత్య కేసులో మరి కొంతమంది హస్తముంద న్నారు. హడా వుడిగా పోస్టుమార్టం నిర్వహించి మాఫీ చేయాలనుకున్నా రని, పూజ ఇంటర్నేష నల్ స్కూల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ పరిచయాలను ఉప యోగిం చుకుని ఉన్నతాధికారులతో మాట్లాడి కలెక్టర్ ద్వారా రీ పోస్టుమార్టం ఆదేశిం చడం వల్ల హత్య చేసినట్లు రుజువైందన్నారు. అంతేకానీ పోలీసులకు అనుమా నం వచ్చి రీ పోస్టుమార్టం చేయలేదన్నారు. రాజారెడ్డి కుటుంబ సభ్యు లే కాకుం డా మరికొంతమంది హస్తం కూడా ఉన్నట్టు సిఐడి విచారణ చేస్తే వాస్తవాలు వెల్లడవుతాయన్నారు. ఉప ఎన్నికలతోనే వైసిపి పతనం ప్రారం భమైందన్నారు. అనేకచోట్ల టిడిపి వైపు ప్రజలు ఉన్నారన్నారు. కొత్తపల్లి పంచా యతీలో ఇరు వర్గాల వైసిపి నాయకులు విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు పెట్టా రని, అక్కడ వైసిపి రెబల్ అభ్యర్థి గెలవడంతో ఎమ్మెల్యే కంగుతిన్నారన్నారు. కొత్తపల్లి పంచాయతీలో తాము ఎవరికీ మద్దతు ఇవ్వలేదని, వారు ఏమైనా మా పార్టీ వారా అని అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే గర్వపూరితమైన మాటలు లేకుండా ప్రజాపాలన కొనసాగించాలన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, ఘంటసాల వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ అమీర్ పాల్గొన్నారు.

హామీలన్నీ నెరవేర్చిన ఘనత వైసిపిదే

ఎమెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి



పల్లెబాట కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వందశాతం నెరవేర్చిన ఘనత వైసిపిదేనని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన పెద్దతిప్పసముద్రం మండలంలోని ఉప్పరోళ్లపల్లి, మల్లెల, మల్లెల క్రాస్ సచివాలయ పరిధిలో నిర్వహించిన పల్లెబాట కార్యక్రమంలో వైసిపి నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, కుల, మత, రాజకీయాలకతీతంగా వాటిని అమలు చేస్తున్న ఏకైక నాయకుడు ఆయనేనని కొనియాడారు. ఇక తంబళ్లపల్లె నియోజ కవర్గంలో గత 40 దశాబ్దాలుగా జరగనటువంటి అభివృద్ధిని కేవలం మూడు సంవత్సరాలలో చేసి చూపించామన్నారు.మారుమూల గ్రామాలకు సైతం మౌలిక వసతులు కల్పించామన్నారు.అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలు పరిష్కరించి, సంక్షేమ పథకాలను సకాలంలో అందజేయాలని, తద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చిపెట్టాలన్నారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ ఎంపిపి ఖలీల్ అహ్మద్, గుడిపల్లి సర్పంచ్ గిరిజరఘునాథ్, ఎంపిడిఒ శంకరయ్య, నాలుగో సచివాలయం కన్వీనర్ కంచి కళ్యాణ్ కుమార్ రెడ్డి, వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి అయూబ్ బాషా, మండల ప్రత్యేక ఆహ్వానితుడు అరుణ్‌కుమార్‌రెడ్డి, నియోజవర్గం సేవాదళ్ అధ్యక్షుడు సల్మాన్, ఎంపిపి మహమ్మద్, జడ్‌పిటిసి శివన్న, సర్పంచులు, టి.సదుం ఎంపిటిసిలు జయలలిత మంజునాథ్, సర్పంచులు నాగరత్న భాస్కర్‌నాయుడు, రామకృష్ణ,యస్ యస్ ఫయాజ్, పెద్దతిప్పసముద్రం మాజీ సర్పంచులు రియాజ్ అలీఖాన్, మల్లెల వెంకట్, నక్క మహేష్, సబ్జీ, అభిలాష్ రెడ్డి, సద్దాం,పవన్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ కేసు బనాయించడం బాధాకరం



అంబేద్కర్ కూడలి వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న దళిత నాయకులు

ప్రజాశక్తి-చిట్వేలి

అభివృద్ధిని చూసి ఒర్వలేని కొందరు దతిమ్మయ్యగారిపల్లికి చెందిన దళిత నాయకుడు పెంచలయ్యపై వ్యక్తిపై అక్రమ కేసులు బనాయిండం బాధాకరమని దళిత నాయకులు అన్నారు. సోమవారం స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద మండలంలోని దళిత సంఘాల నాయకులు, తిమ్మయ్యగారిపల్లి దళితులు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పరిపాలన ప్రజలందరికీ చేరువగా చేయాలనే ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సచివాలయ వ్యవస్థ మండలంలో అన్ని గ్రామాల్లో అమలులోకి వచ్చినా తిమ్మయ్యగారిపల్లెలో సుమారు నాలుగు సంవత్సరాల నుంచి ఆటంకాలకు గురవుతూనే ఉందన్నారు. సచివాలయం నిర్మించే స్థలం పై అగ్రవర్ణాల అండతో సచివాలయ నిర్మాణం అడ్డుకోవాలని ఉద్దేశంతో అడుగడుగున ఆటంకాలు కల్పిస్తూ సచివాలయ నిర్మాణ వ్యవస్థ ఇప్పటికీ మొదలు పెట్టలేదన్నారు. సచివాలయాల సేవలు పోరాడిన పెంచలయ్య పైన తప్పుడు సమాచారంతో కేసులు పెట్టడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. వెంటనే పెంచలయ్య పెట్టిన అక్రమ కేసుల నుంచి వికార్యక్రమంలో పొలం రెడ్డి మల్లికార్జున, లక్ష్మీనారాయణ, పందికాళ్ళ మనీ, లింగం సంజీవ్, సుధాకర్, ఆంధ్రయ్య, లింగం పద్మాకర్, కొత్త నాని, ఈశ్వరయ్య, మునెమ్మ, నందు, జయమ్మ పాల్గొన్నారు.

గ్రూప్స్‌లో మెరిసిన 'మిట్స్' విద్యార్థులు

ప్రజాశక్తి-కురబలకోట



గ్రూప్స్‌లో ప్రతిభ చూపిన పూర్వ విద్యార్థులను సన్మానిస్తున్న ప్రిన్సిపల్

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్స్ ఫలితాల్లో మిట్స్ విద్యార్థులు ప్రతిభ చాటారని ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు. సోమవారం గ్రూప్-1లో సత్తాచాటిన పూర్వవిద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ గ్రూప్-1లో రాష్ట్ర స్థాయిలో తమ కళాశాల పూర్వ విద్యార్థులు కె.ప్రవీణ్‌కుమార్‌రెడ్డికు 4వ ర్యాంక్ సాధించి డిప్యూటీ కలెక్టర్‌గా, ఎం.పవిత్ర అసిస్టెంట్ ట్రేజరీ ఆఫీసర్‌గా ఎంపికయ్యారని పేర్కొన్నారు. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మిట్స్‌లో 2009 లో బిటెక్ ఇఇఇ పూర్తి చేసారని, ఎం.పవిత్ర 2018 లో బి.టెక్ ఇసిఇ పూర్తి చేసిందని అన్నారు. తమ కళాశాల విద్యార్థులు ఎంతో పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన వీరిని కళాశాల తరుపున సన్మానించడం సంతోషంగా ఉంద్నారు. విద్యార్థులు తమ తమ లక్ష్యాలను పట్టుదలతో సాధిస్తే ఏది కష్టం కాదని ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. తమ లక్ష్యాన్ని సాధించడానికి మా తల్లిదండ్రులు ప్రోత్సాహం ఎంతో ఉందని పవిత్ర అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కమల్‌బాషా, ఇఇఇ విభాగాధిపతి డాక్టర్ పవన్, కలశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

చుక్కల భూములు పట్టా భూములుగా మార్పు



విఆర్‌ఒల సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ ప్రదీప్

ప్రజాశక్తి-కలకడ

చుక్కల భూములను పట్టా భూములుగా మార్పు చేసిన అనం తరం లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వడం జరుగుతుందని తహశీల్దార్ ప్రదీప్ తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన కలకడలో విఆర్‌ఒల సమావే శంలో ఆయన మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో వచ్చిన ఆర్జీలపై వెంటనే స్పందించి సత్వర పరిష్కారం చేయాలని ఆదేశించారు. రీసర్వే నిర్వహించిన భూములపై రైతులకు సంబంధించిన పట్టాలను అందిస్తా మన్నారు. చుక్కల భూములను పట్టా భూములుగా మార్పు చేసిన అనంతరం లబ్ధిదారులకు పట్టాలను స్థానిక ఎమ్మెల్యే చింతల రామచం ద్రారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. విఆర్‌ఒలు సత్వర చర్యలు చేపట్టి పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.

ఖరీఫ్ సాగు.. కష్టమేనా..!

ప్రజాశక్తి - చాపాడు



సాగులో ఉన్న పచిరొట్టగా ఉపయోగించే జీలుగ

శ్రీశైలం జలాశయానికి వరద నీరు క్రమంగా తగ్గుతూ వస్తూ ఉండడతో ఈ ఏడాది కెసి కెనాల్ పరిధిలో ఖరీఫ్ సాగు కష్టమేనా అని రైతుల్లో ఆందోళన నెలకొంది. వరి సాగు రైతుల ఆశలు తగ్గిపోతున్నాయి. పంటల సాగుకు సమాయత్తమై ప్రస్తుతం వెనకడుగు వేస్తున్నారు. వరిసాగు కోసం ముందుగా సేంద్రియ ఎరువుగా ఉపయోగించే పచ్చి రొట్ట ఎరువులైన జీలగ, జనుమును తమ పొలంలో రైతులు వేశారు. వరి వంగడాలను కూడా రైతులు సేకరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వరిసాగుపై రైతులు పునరా లోచిస్తున్నారు. గత ఏడాది జులై రెండవ వారానికి శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండింది. దీంతో ఆగస్టు మెదటి వారంలో కెసి కాలువకు నీటిని విడుదల చేశారు. ఈ ఏడాది ఎగువ ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదు కావడంతో ఆగస్టు మెదటి వారంలో ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేయాలని ఉన్నతాధికారులు సూచించారు. శ్రీశైలం రిజర్వాయర్‌కు ఎగువ ప్రాంతాల్లో కురుసిన వర్షాల వల్ల నీటిమట్టం పెరుగుతూ వచ్చి ప్రస్తుతం ఆగిపోయింది. ఈ నెల చివరకు ఆల్మట్టి, జూరాల ప్రాజెక్టులకు పూర్తిస్థాయిలో నీరు చేరితే శ్రీశైలం ప్రాజెక్టుకు నీటి ప్రవాహం పెరుగుతుందని రైతులు అంచనాలు వేస్తున్నారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 820 అడుగులు మాత్రమే ఉంది. 884 అడుగులు చేరితే మాత్రమే వరి పంటకు నీరు విడుదల చేస్తామని అధికారులు ప్రకటించారు. ఎగువ నుండి నీటి ప్రవాహం అధికంగా ఉంటే ఆగస్టు చివరి వారంలోనైనా కెసి కాలువకు తప్పక నీరు వస్తాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కుందూ, పెన్నా పరిధిలో ఇప్పటికే రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై విత్తనాలు, ఎరువులు సేకరించే పనిలో పడ్డారు. సకాలంలో నీరు విడుదలైతే కెసి, కుందూ పరిధిలో మండల వ్యాప్తంగా 16వేల ఎకరాల్లో వరి సాగయ్యే అవకాశం ఉంటుంది. లేనిపక్షంలో ఆరుతడి పంటలైన మినుము, మెక్క జొన్న, పొద్దుతిరుగుడు వంటి పంటల సాగుకు ఆసక్తి కనబరుస్తారు. ఆ మేరకు వ్యవసాయ శాఖ అధికారులు విత్తనాలు అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కార్మికులను క్రమబద్ధీకరించాలి



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

మున్సిపల్ కాంట్రాక్టు ఉద్యోగులతోపాటు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను కూడా క్రమబద్ధీకరించాలని సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు దాసరి. విజయ్, దాసు కోరారు. స్థానిక ఎన్జీవో హోం కార్యాలయంలో సోమ వారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తున్నా సిం పట్టించుకోలేదన్నారు. అధికారంలోకి రాకముందు జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధనలో భాగంగా ఈనెల 23న చలో విజయవాడ, 24న సిఎం ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. అప్పటికీ స్పందించకపోతే నిరవధిక సమ్మె చేసేదానికైనా వెనకాడబోమని వారు తెలిపారు. పనికితగ్గ వేతనం ఇవ్వాలన్నారు. ఆప్కాస్ రద్దు చేయాలని ,నేటి ధరలకు అనుకూలంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఆదామ్, రాజు, దివాకర్, పాములేటి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ట్రెజరర్ శివ పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెలలు 24న చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రొద్దుటూరు మున్సిపల్ యూనియన్ పట్టణ ప్రధాన కార్యదర్శి సాల్మన్ పిలుపునిచ్చారు. స్థానిక 33, 34డివిజన్ సచివాలయ కార్మికుల వద్ద సోమవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23న రాత్రి 9గంటలకు ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్ చేరుకోవాలన్నారు. మున్సిపల్ కార్మికులనందర్నీ క్రమబద్ధీకరించాలని, పనికితగ్గ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.



గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న సాల్మన్



రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేస్తున్న భానుగోపాల్‌రాజు, టిడిపి నాయకులు

మాజీ మంత్రి బ్రహ్మయ్య సేవలు మరవలేనివి

ప్రజాశక్తి-వీరబల్లి

మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య సేవలు మరువలేనివని టిడిపి మండలాధ్యక్షులు యం.భానుగోపాల్‌రాజు, టిడిపి మండల సీనియర్ నాయకులు తాటిగుట్ల శ్రీధర్‌రెడ్డిలు కొనియాడారు. సోమవారం వీరబల్లి మండల కేంద్రంలో పసుపులేటి బ్రహ్మయ్య అభిమానులు, టిడిపి ఆధ్వర్యంలో పసుపులేటి బ్రహ్మయ్య నాలుగవ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బ్రహ్మయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పసు పులేటి బ్రహ్మయ్య ఎమ్మెల్యేగా, మంత్రిగాపని చేసి నియోజకవర్గంలో ఎన్నో సేవలు చేసి పేద, మధ్య తరగతి ప్రజల అభిమానాన్ని చురకొన్నారని గుర్తు చేశారు. పసుపులేటి పౌండేషన్ మెమోరి యల్ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్ర మాలు చేశారన్నారు. టిడిపి కష్టకాలంలో ఉన్నప్పుడు ఆయన ముందుండి అంకిత భావంతో పని చేసి టిడిపి అభివృద్ధి కోసం పని చేసి ఎల్లవేళలా టిడిపి కార్యక ర్తలకు అందుబాటులో ఉంటూ వచ్చారని అలాంటి నేతను కోల్పోవడం పార్టీకి తీరని లోటని అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు, ఆసుపత్రి సిబ్బందికి పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోళ్ళ సురేంద్ర, గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజినేయులురెడ్డి, ప్రసాద్‌రాజు, విఆర్‌డిఎస్ ఛైర్మెన్ సురేంద్రా రెడ్డి, తుమ్మల రమేష్, నేతి రమేష్ బాబు, రామక్రిష్ణమరాజు, నాగప్ప నాయుడు, ఐటిడిపి నేతలు వినయ్‌కుమార్, పవన్‌కుమార్, మాతంగి రవికుమార్, నర్సింహులు, లకార్యకర్తలు పాల్గొన్నారు.



తాగునీటి సమస్యపై విజయభాస్కర్‌రెడ్డితో మాట్లాడుతున్న మహిళలు

తాగునీటి సమస్యను పరిష్కరించండి

ప్రజాశక్తి-వీరబల్లి

తాగునీటి సమస్యను పరిష్కరించాలని గుర్రప్పగారిపల్లి పంచా యతీ కొత్త వడ్డేపల్లి గ్రామస్తులు సోమవారం మాజీ ఎంపిపి విజయ భాస్కరెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఆయన వెంటనే స్పందించి మంచినీటి సమస్య తీర్చుటకు వెంటనే కృషి చేస్తానని వారికి హామీనిచ్చారు. అనంతరం విజయ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల దాహర్తిని తీర్చేందుకు రోళ్ళమ డుగు నుంచి తాగునీటిని తీసుకవస్తామన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ కృష్ణయ్యను పిలిచి నీటి సమస్యను వెంటనే తీర్చాలని, నీటి కోసం పైప్‌లైన్ కనెక్షన్ ఇవ్వాలన్నారు.

శుభ్రత కచ్చితంగా పాటించాలి

ప్రజాశక్తి- పులివెందుల రూరల్

పులివెందుల పురపాలక పరిధిలోని ప్రతి హోటల్‌లో పరిశుభ్రత కచ్చితంగా పాటించాలని మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి యజమానులకు సూచిం చారు. పురపాలక అధికా రులతో కలిసి సోమవారం ఆయన స్థానిక పలు హోటళ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హోటళ్లల్లో నాణ్యమైన పదార్థాలను ప్రజలకు అందిం చాల న్నారు. ప్రభుత్వ నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వాడితే చట్టపరమైన చర్యలు తీసు కుంటా మన్నారు. క్లాత్‌సం చులనే వాడాలన్నారు. శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు

ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

పులివెందుల రూరల్ : ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, ఇన్‌ఛార్జి వైస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. స్థానిక బాకరాపురంలో సోమ వారం వారు కమిషనర్ వివి నరసింహారెడ్డితో కలిపి పర్యటించారు. ఈ సంద ర్భంగా దినేష్ మెడికల్ సెంటర్ వద్ద నూతనంగా ఇళ్లు నిర్మించుకున్న యజ మానులు కొత్త నీటి సర ఫరా పైప్‌లైన్ వేయాలని కోరగా, వెంటనే వారు మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

లింగాల : లింగాల ప్ర భుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో మూడో విడత ప్రవేశాల నిమిత్తం దర ఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ శాంతయ్య తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈనెల 27 రాత్రి 11 గంటలలోపు వెబ్‌సైట్ ఐటిఐ.ఎపి.గవర్నమెంట్.ఇన్‌లో రిజిష్టర్ చేసుకోవాలన్నారు. అనంతరం 28న ఐటిఐలో వెరిఫికేషన్ చేయించుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు.

రూ.80 లక్షలతో గోశాల : ఒఎస్‌డి

చక్రాయపేట : మండలంలో వెలసిన గండి క్షేత్రం సమీ పంలో ఉన్న అద్దాలమర్రి క్రాస్ వద్ద నాలుగు ఎకరాల్లో దాదాపు రూ.80 లక్షలతో గోశాల నిర్మిస్తు న్నట్లు ఒఎస్‌డి అనిల్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఆ మేరకు సోమవారం ఒఎస్‌డి, వేంపల్లె జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఒఎస్‌డి మాట్లాడుతూ గోశాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో గండి దేవస్థానం ఇఒ అలవలపాటి ముకుం దరెడ్డి, చైర్మన్ పినుబోలు రాఘవేంద్ర ప్రసాద్, ఎంపిపి మాధవిబాలకృష్ణ, ఎంపి డిఒ శివారెడ్డి, తహశీల్దార్ రాజసింహ నరేంద్ర, గండి దేవస్థాన కమిటీ మెంబర్లు, లోమడ రామానుజన్‌రెడ్డి, అనసూయమ్మ, అంకాల్ రెడ్డి, ఎంపిటిసి శాంతమ్మ, సర్పంచు నరసింహులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రెండు బైక్‌లు ఢీ : ఒకరు మృతి

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని సుద్ధమల్ల పంచాయతీ ఎర్రంరెడ్డిగారిపల్లి దర్గాకు వెళ్లే క్రాస్‌రోడ్ వద్ద సోమవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు బైక్‌లు ఢీకొని పఠాన్ గౌస్‌ఖాన్(45) మృతి చెందగా, ఆయన భార్య పఠాన్ ఆయేషాకు తలకు తీవ్ర గాయాలు అయినట్లు ఎస్‌ఐ కొండారెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..జ్వరంతో బాధపడుతున్న నీలకంఠ రావ పేటకు చెందిన బేల్దారి మేస్త్రి గౌస్‌ఖాన్ తన భార్య ఆయేషాతో కలిసి స్కూటీపై రాయచోటికి వెళ్లి వైద్యం చేయించుకుని తిరిగి నీలకంఠరావుపేటకు తిరుగ పయ నమయ్యారని చెప్పారు. మార్గమధ్యలో ఎర్రమరెడ్డిగారిపల్లి దర్గా క్రాస్‌రోడ్డు వద్దకు రాగానే నీలకంఠరావుపేట కు చెందిన తౌషిద్‌అలీ, షేక్ దాదా పీర్‌లు బైక్‌లో రాయచోటికి వెళ్తుండగా రెండు ద్విచక్రవాహనాలు వాహనాలు ఎదురె దురుగా ఢీ కొన్నాయని అన్నారు. ఈ సంఘటనలో గౌస్‌ఖాన్ మృతి చెందాడని, తన భార్య తీవ్రంగా గాయపడటంతో 108 వాహనంలో కడప రిమ్స్‌కు తరలించినట్లు చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

టమోటా వాహనం బోల్తా

ప్రజాశక్తి-ములకలచెరువు

అధిక లోడుతో వస్తున్న టమోటా వాహనం బోల్తా కొట్టిన సంఘటన సోమవారం మండలంలో చోటు చేసుకుంది. పిటిఎం మండలం, పులికల్లు నుంచి ములకలచెరువు మహీంద్ర మోడల్ వాహనంలో సుమారు 20 బాక్సుల టమోటా లోడుతో వస్తున్న వాహనం పిటిఎం-ములకలచెరువు రోడ్డు మార్గంలోని స్థానిక టిటిడి కల్యాణ మండపం సమీపంలో ఉన్న మలుపులో వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో టమాటాలు నేలపాలయ్యాయి. వాహనంలో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి గాయాలు కాలేదు. ధరలు ఉన్న సమయంలో టమాటాలు నేలపాలు కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.